Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : Flat No. 208,Ramya Residency,
Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040, Andhra Pradesh.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 13 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 ఫిబ్రవరి 16-28 | పేజీలు : 8 | ₹: 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

*★ శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి.*

పొగడ్తలు మనుష్యులకును, స్తోత్రాలు దేవునికి చెందునని తలస్తే ఆ స్తోత్రాలకు ప్రభువైన యేసుక్రీస్తు అర్హులని తెలియజేయు బైబిలు వివరణ....

సృష్టిని గూర్చి సమగ్ర వివరణ ఇచ్చు గ్రంథము బైబిలని క్రైస్తవులు నమ్ముదురు. సర్వాధికారియైన దేవుడు సృష్టిని చేయాలన్న తలంపు కలిగిన వెంటనే మొదట తనకు కుమారునిగా మన ప్రభువైన యేసుక్రీస్తును కలుగచేసినట్లు (కనినట్లు) బైబిలు సాక్ష్యమిస్తుంది!

**★ పూర్వకాలమందు (మానవులు ఊహించుటకు అవకాశం లేనటువంటి కాలం) తన సృష్ట్యారంభమున తన కార్యములతో ప్రథమమై నదిగా యెహోవా (తండ్రియైన దేవుడు) నన్ను (మన ప్రభువైన యేసుక్రీస్తును) కలుగచేసెను.**

పై వచనంలో "నన్ను" కలుగజేసెనని వ్రాయబడినది జ్ఞానమును గూర్చి అని బైబిలునందు చదువగలం. దేవుడు సృష్టి ఆరంభానికి ముందు తన కార్యములలో మొదటిదిగా జ్ఞానాన్ని కలుగజేసినట్లు తెలిసింది. ఇంతకూ జ్ఞానమంటే బైబిలేం చెబుతుందని




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

లేఖనాలను పరిశీలిస్తే.....

**★ పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును, "దేవుని జ్ఞానమునై యున్నాడు"**

క్రీస్తుప్రభువు దేవుని జ్ఞానమని, పిలువబడినవారమైన మనకు (క్రైస్తవులకు) తెలిసిన విషయమే. జ్ఞానమైన క్రీస్తు ఈ లోకాన్ని కలుగజేసెనని, 2లో..


ప్రథములము మనమే
చెప్పేవారు × చేసేవారు (ఎడిటోరియల్) 3లో

సత్యసువార్త చాటుదాం.... 4లో

జీవితాంతం లేనోళ్ళేనా?!
యేసు చేసిన, చేయుమన్న పరిచర్యలంటే ఇవేనా...? 5లో

క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ! 6లో

దేవునిలో (వాక్యంలో) బలపడితేనే ఆశీర్వాదం
తెలుసుకుందాం 7లో

క్రైస్తవులకీ సంగతి తెలియాలి! 8లో


North East West South






## టెలికం విధానం మంచిదేనన్న ప్రధాని

### తప్పు చేసిన వారిని వదలం!



ప్రజా జీవితాన్ని ప్రక్షాళన చేయడానికి తన ప్రభుత్వం చేయగల్గినంతా చేస్తుందని, తప్పు చేసినవారు శిక్ష నుంచి తప్పించుకోకుండా చూస్తామని ప్రధాని మన్మోహన్‌సింగ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కుంభకోణాలను ప్రస్తావించి అందోళన వ్యక్తం చేస్తారు. 2జీ కుంభకోణంపై ఆందోళన వ్యక్తం చేస్తూనే టెలికాం విధానాన్ని సమర్థించుకున్నారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎస్-బ్యాండ్ ఒప్పందంపై వివరణ ఇచ్చారు. ధన్యవాదాల తీర్మానానికి లోక్ సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## అప్పుడే ఎండ తీవ్రత!

### కోస్తా, తెలంగాణల్లో అనూహ్య ఉష్ణోగ్రతలు

వేసవి ప్రారంభంలోనే అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు అమాంతం పెరుగుతున్నాయి. దీనికి ప్రజలు తాలలేకపోవుటే కాక అనేకులు వడదెబ్బకు గురౌతున్నారు. దీనికి కారణం.. దక్షిణ చైనా సముద్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలలో ఓ ఉష్ణమండల కేంద్రం ఏర్పడటమే అని గుర్తించారు వాతావరణ నిపుణులు. వార్మ్ టంగ్ గా పేర్కొనే ఈ ఉష్ణ మండల కేంద్రాలు అరుదుగా రూపుదిద్దుకుంటాయి. ఇటీవల సంవత్సరాల్లో అలాంటిది ఏర్పడడం జరగకపోవడంతో వాతావరణ నిపుణులు దానిపై విశ్లేషిస్తున్నారు. దీని ప్రభావం వలన ఆ ప్రాంతం నుంచి వీస్తున్న గాలులు బంగాళాఖాతం మీదుగా కోస్తాంధ్రతో పాటు తమిళనాడు తీరాన్ని కూడా తాకుతున్నాయని నిర్ధారిస్తున్నారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము



# స్తోత్రార్హుడు

**★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు  మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను**

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన లేకుండా ఏమియు కలుగలేదని, కలిగియున్నవేవైనా ఆయన (క్రీస్తు) ద్వారానే కలిగినవని బైబిల్లో మరో చోట చదువగలం. వాక్యమే దేవుడు. దేవుడైన ఆ వాక్యమే కృపాసత్యసంపూర్ణుడిగా శరీరధారియై మన మధ్య నివసించెనని బైబిలు చెప్తుంది. దాన్ని బట్టి ఆయన దేవుని దగ్గర వాక్యరూపాన (శబ్ద రూపాన) ఉన్న దేవుడని తెల్సుకోగలుగుతున్నాం. ఆయన కూడా దేవుడైనను, దేవుని యొద్దవుండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మన మధ్య మానవునిగా కాలం సంపూర్ణమైనప్పుడు అనగా జన్మించవలసిన సమయం ఆసన్నమైనప్పుడు కృపాసత్య సంపూర్ణునిగా జన్మించెనన్న బైబిలు సాక్ష్యాన్నే మనం అనేకులకు ప్రకటిస్తున్నాం. ఇది ప్రభువు మనకిచ్చిన ఆజ్ఞ. ఎందుకు ఆయన ఈ లోకంలో జన్మించవలసివచ్చిందని ఆలోచిస్తే మన పాపాలను క్షమించుటకు ఆయన తన పరిశుద్ధ రక్తం చిందింపవలెనన్నది దేవుని ప్రణాళికయైయున్నది. ఎందుకంటే

**★ రక్తం చిందింపకుండా పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.**

రక్తం వలన మాత్రమే మానవుల పాపాలు క్షమించుటకు అవకాశం ఉందని బైబిలు పై వాక్యం ద్వారా బయల్పరుస్తుంది. అలా చిందింపబడిన రక్తం పరిశుద్ధమైనదిగా ఉండాలని దేవుని ఉద్దేశం. ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు.

రక్తం అనుదానికి దైవగ్రంథమైన బైబిలు ఇచ్చు వివరణ.... ప్రాణం. మన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ప్రభువైన యేసుక్రీస్తు తన పరిశుద్ధ రక్తం అనగా ప్రాణం ఇచ్చారు. ఆయన బ్రతుకుకాలంలో ఎంతో పరిశుద్ధునిగా జీవించినట్లు చరిత్రలో అనేక ఆధారాలు కలిగిన బైబిలు నొక్కివక్కాణిస్తుంది. మన పాపాలు తీసివేయుటకు తన పరిశుద్ధ రక్తం సిలువపై కార్చిన ప్రభువైన యేసుక్రీస్తు స్తోత్రార్హుడు.

**★ ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు.**

మనపట్ల ఆయన చేసిన కార్యాలు తలచుకుంటే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి.

ఏ మానవుడును ఇతరుల కొరకు అటువంటి కార్యాలు చేయలేదు, చేయబోడు. ఆయా కార్యాలు ఆయన మనకోసం జరిగించినందుకు ఆయనకే స్తోత్రాలు చెల్లింపబద్ధులమైయున్నాము. దేవుని అనేక విధాలుగా తలస్తూ పూజిస్తున్న ఆనాటి రోజులలో, ఆయన తండ్రియైన దేవుడని, ఆయన ఉన్నతత్వాన్ని ఆనాటివారికి బయలు పరచి, గ్రహించుటకు కావలసిన వివేకమును గ్రహించారు. 1.యోహాను 5:20 దేవుని ఎరుగుటకు అన్ని విధములుగా మనకు మార్గము చూపే పరిశుద్ధ గ్రంధమే బైబిలు. బైబిలు దేవుని వాక్యము (శబ్దం లేక మాట, వాక్కు), ఆ వాక్యమే ప్రభువైన యేసుక్రీస్తు. బైబిలును సంపూర్ణముగా ఎరుగుటయే దేవుని ఎరుగుట. మన బ్రతుకుకాలంలో మనమందరము సంపూర్ణులగుటకు సాగిపోదాము. అలా అందరూ వాక్యములో సంపూర్ణులగుటయే దేవుని చిత్తం.

సంపూర్ణత్వం కోరుకునే వాదందరు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్న వారైసత్యవంతుని (తండ్రియైన దేవుని) యందున్నారు. 1 యోహాను 5:20, ఆయన వలన మనము దేవునిలో ఉన్నామన్న మాటే ఇహమందు మనకెంతో ఊరటనిస్తుంది. దేవునిలో ఉండటమంటే మాటలు కాదుసుమా! అదెంతో భాగ్యం. దేవుని, ఆయన మహాశక్తిని ఎరిగినవారికి, ఆ దేవునిని మన ప్రభువైన యేసుక్రీస్తు (బైబిలు) బయలు పరచగా తెలుసుకుంటున్నాము. లేకపోతే దేవునిని తెలుసుకునే అవకాశమే ఉండకపోవును.


ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచి యుండలేదు. (1 యోహాను 4:12)

పై వాక్యము దేవుడు వ్రాయించినది. ఎవరును తప్పు పట్టరాదు. అలా తప్పుగా, వాక్యవ్యతిరేకంగా మాట్లాడే అర్హత ఎవరికినీ లేదు. అలా ఎవరైనా మాట్లాడితే బైబిలునందుగల దేవుని ఉద్దేశాలను పూర్తిగా అకళింపు చేసుకొనని వారిగా తలంచవచ్చును. అలా మాట్లాడువారు తరతరాలుగా వినేవారుగా మాత్రమే అయివుండి, విన్నవాటినే చెప్పువారని బైబిలును పరిశీలనగా చదివి గ్రహించు విజ్ఞులైన క్రైస్తవులు సుళువుగా తెలుసుకొందురు. మీరేమి వినుచున్నారో చూచుకొనుడి అను ప్రభువు ఆజ్ఞను ధిక్కరించినవారే అనుటకు సందేహమక్కరలేదు. విన్నవి ఎక్కడ చూడాలి అని ఆలోచిస్తే మనకివ్వబడిన బైబిలునందు మాత్రమేనని మనకు తెలియని విషయంకాదు. బైబిలును ధ్యానించుటచే మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మనందరమును నిరపరాధులై యుండునట్లు అంతమువరకు (మన బ్రతుకు కాలం) ఆయన మనలను స్థిరపరచును. (1 కొరింథీ 1:8) పాపమున్న లోకంలో ఉన్న మనలను దేవుని కొరకు ప్రజలనుగా, తనకు సహోదరులుగా ఎంచుకొన్న యేసుక్రీస్తు స్తోత్రార్హుడు. తన అమూల్యమైన పరిశుద్ధ రక్తంలో మన ప్రతి పాపాలను కడిగి దేవుని చెంతకు చేర్చు బాధ్యత నిరంతరం నెరవేర్చు యేసుక్రీస్తు కంటే మనకు ఈ లోకంలో స్తోత్రార్హుడు ఎవరున్నారు! ఆలోచించండి. ఆయనను గూర్చి బైబిలునందు వ్రాయబడిన మరొక వచనం చూద్దాం. ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు. (1 యోహాను 2:2)

లోకమునకు శాంతికరమై యున్నాడని బైబిలునందు చదువు మనము, చదువని అనేకులకు అనగా సర్వలోకమునకు ప్రకటింపవలసిన వారము కామా? అలా ప్రకటింపని వారెవరైననూ యేసుక్రీస్తు ఆజ్ఞను నెరవేర్చని వారే సుమా!

ఆయన మనకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటో చూసి గ్రహించుకుందాం.

మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. మార్కు 16:15. ప్రభువైన యేసు క్రీస్తును నమ్ము క్రైస్తవులందరును ఆయన ఆజ్ఞను పాటింపబద్ధులు. మీరు ప్రభువును ప్రకటిస్తున్నారా? మీకై మీరు వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. సువార్త (క్రీస్తు జనన, మరణ, పున:రుత్థానము) ప్రకటింపకపోతే నాకు శ్రమ అని పౌలు వ్రాస్తే, ఆ శ్రమ పౌలుకు మాత్రమే అని తలచకండి ప్రియులారా! ఆ మాట క్రైస్తవులందరిని గూర్చి వ్రాయబడింది జాగ్రత్తపడండి. అలా మనందరమును "కూడి" ప్రకటిస్తే ఆయన మనకు మాత్రమే కాదు, సర్వలోకానికి స్తోత్రార్హుడే సుమా! అట్టి దేవునిని ప్రకటించు భాగ్యం ప్రభువు క్రైస్తవనాడు ద్వారా మా కుటుంబానికి ఇచ్చిన 'దేవునికి స్తోత్రము'.




## విశాఖలో దెయ్యాలను వెళ్లగొడుతున్న పాస్టర్?

సదరు పాస్టరు ఇంటర్వ్యూ దొరకనందున, ఆయనతో చర్చించిన తరువాత ఆ వివరాలు ఇస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5 సంచిక : 13 16-28 ఫిబ్రవరి, 2011

★ ★ ★

# చెప్పేవారు x చేసేవారు

వినే వారుండాలే గాని చెప్పేవారికేం కొదువలేదన్నది లోకోక్తి. అందుకు భిన్నంగా మన యేసు మాటలుంటాయి. చెప్పేవారిగా మాత్రమే ఉండక చేసేవారిగా మనం ఉండాలని ఆయన బోధించారు. ఆ మాటలను తమ తమ జీవితాల్లో ఆచరణలో చూపే క్రైస్తవులెందరుంటారు అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. అందరూ ఉండాలి. అలా ఉన్నవారే క్రైస్తవులు. లేకుంటే వారు క్రైస్తవులు కారు. క్రైస్తవులనిపించుకొంటున్నవారు. క్రీస్తు మార్గాన్ని దినదినం తెలుసుకొంటూ వెంబడించువారే క్రైస్తవులు. క్రైస్తవులనబడిన వారిని ఈ విషయంలో మనం ఇట్టే గుర్తించగలం. ఎలాగంటే.... అట్టివారు ఎదుటివారికి చెప్పనిదంటూ ఏదీ ఉండదు. వారు మాత్రం వారు చేప్పే విషయాల్లోనే నమ్మికలేనివారుగా కనబడ్తారు. క్రీస్తు కొరకు వారికి ధన నష్టమొస్తుందన్నా, శరీరాన్ని కష్టపెట్టాల్సివస్తుందన్నా ఆ చుట్టుపక్కల కన్పించరు. దైవోద్దేశంలో ఇది భ్రష్టత్వం. దేవుని రాజ్య స్థాపనకోసం మనందరం సుళువుగా పరలోకం పొందేందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు ఎంతగానో శ్రమపడ్డారు. ఎన్నో నష్టపోయారు. అది అర్థంకాని వారే భ్రష్టులు. వారు దేవుని వారమని చెప్పుకొందురేగాని దేవుని కోసం చేయు ప్రతి పనిలోను కానరాదు. ఏదైనా అడిగితే మాత్రం దేవుని కోసం తెగచెప్పేస్తుంటారు, వినేవారుండాలి గాని! క్రైస్తవులు కేవలం చెప్పేవారుగా మాత్రమే ఉంటే ఏం లాభం? చేసేవారుగా ఉంటేనే మన యజమానియైన ప్రభువుకు లాభం. అనేక ఆత్మలు ఆయన చెంతకు నడిపించబడతాయి. మన యజమాని కోరేదదే సుమా! ఆయన చెప్పినట్లు కేవలం చెప్పేవారిగా మాత్రం ఉండక చేసేవారిగా ఉండాలి. అట్టివారే నమ్మకమైన పనివారు. వారే జీతానికి పాత్రులు. ఘనతకు పాత్రులు. తాము 'లోకంలో ఎంత చిన్నవారైనా.... ధనం, కార్లు, మేడలు, బంగళాలు లేకున్నా..... యేసుక్రీస్తులో ఘనులు. మహిమ నుండి అధిక మహిమకు మారుతున్నవారు. తద్వారానే లోకంలో వారికి గుర్తింపు. క్రీస్తు వల్ల వచ్చే గుర్తింపే మహిమకాస్పదమై ఆశీర్వాదకారణమౌతుంది. ధనం వల్ల వచ్చే గుర్తింపు అశాశ్వతం. క్రీస్తువల్ల వచ్చే గుర్తింపు శాశ్వతం. అందుకు ఉదాహరణే పురుషోత్తమ చౌదరి, సాధు సుందర్‌సింగ్ తదితరులు. వీరు ఆస్తిపరులా? లేక క్రీస్తుపరులా? ఆలోచించండి. వీరు 'క్రీస్తుపరులు' కాబట్టే ఇక్కడ వారి నెరుగని క్రైస్తవులుండుట బహుకష్టం. అది దేవుడు వారికిచ్చిన ఆశీర్వాదం. దాన్ని దోచుకొనువారెవ్వరు? కాదనువారెవ్వరు? ఇట్టి వారే చెప్పేవారిగా మాత్రముండక చేసేవారు. మీరే కోవకు చెందుతారు? ఆలోచించండి! (అనేకుల కోరిపై మరోసారి ఇవ్వడమైనది)

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

# ప్రథములము మనమే

**★ తాను సృష్టించినవాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యము (యేసుక్రీస్తు) వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను**

- వై.ఎల్. రవిరాజు



ప్రకృతిలో ఉన్న సమస్త జీవకోటి పుట్టుక ఒకవంతైతే నరుని పుట్టుక మరో వంతు. సమస్త జీవులను భూమి పుట్టించినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది.

**★ దేవుడు-వాటి వాటి జాతి ప్రకారము జీవముగలవాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆప్రకారమాయెను.**

దేవుని మాటలు ఎంతో ఉన్నతమైనవి, నిగూఢమైన సత్యాలు. బైబిలును చదివి గ్రహించగలిగితే ఇటువంటివి అనేకములు మనకు దేవుడు బయలుపరుస్తారు. సమస్త జీవకోటి భూమి నుంచే పుట్టించారని ఎంత స్పష్టంగా తెలియజేస్తున్నారో చూసారా! మనుష్యులు చెప్పిన మాటల్లో అస్పష్టత కన్పిస్తుందేమో గాని దేవుని మాటల్లో(బైబిల్లో) అస్పష్టత అన్నదే కానరాదు. బైబిల్లో చెప్పిన ప్రతిమాట కూడా గ్రహించగల్గితే అది మన అభివృద్ధికి దోహదపడుతుంది. అది గ్రహించకపోతే తప్పుడు మార్గంలో పడిపోతుంటాం. ఇప్పుడు అనేకుల్లో జరుగుతున్నదిదే! దేవుని ఉద్దేశ్యాన్ని గ్రహించక ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు బోధించి ఎదుటివారి ప్రశ్నలకు జవాబులివ్వలేక సతమతమై పోతుంటారు. అందువల్ల మాత్రమే మన దేవుని నామము అన్యజనుల మధ్యన దూషించబడుతుందన్న ప్రభువు మాట నెరవేరుతుందని గ్రహించాలి. మన వలన దేవునికి మహిమ రావాలే గాని దూషణ రాకూడదు. శాస్త్రవేత్తలు ఈ మధ్య 'నేలనుండే మనుగడ' అనే విషయాన్ని గ్రహించారు. చాలా పత్రికల్లో ప్రచురించబడ్డాయి కూడా. వారు కనుగొన్నది క్రీస్తుశకంలో. అనగా క్రీస్తు భూమిపై జన్మించిన 2 వేల సంవత్సరాల తర్వాత. గాని మనకైతే బైబిలును బట్టి క్రీస్తుకు పూర్వమే మోషే ద్వారా దేవుడు వ్రాయించిన ఆదికాండంలో చెప్పబడింది. మనం అనేక సార్లు ఈ వాక్యాన్ని చదివే ఉంటాం. చాలా మంది గ్రహించకపోవచ్చు. దేవుడు స్పష్టంగా 'భూమి పుట్టించుగాకని' వ్రాయించారు. దేవుడంత స్పష్టంగా వ్రాయించినా గ్రహించలేనివారి వల్లే విభేదాలు తలెత్తుతాయి. దేవుడు వ్రాయించిన దానికి అనేక కథలు అల్లుకుంటూ వారిష్టమొచ్చినట్లు కొందరు ప్రకటిస్తుంటారు. దేవుడు భూమినుండి సమస్త జీవకోటిని పుట్టించినట్లుగానే దేవుడు మానవున్ని చెయ్యవచ్చుకదాని ఆలోచిస్తే..... నేలమట్టితో నరున్ని నిర్మించి ఆయన జీవవాయువుని ఊదగా అని వ్రాయబడింది. అంటే మన శరీరం వచ్చింది భూమినుంచే గాని ఆత్మ వచ్చింది దేవుని నుండి. ఇక్కడ ఒకసారి ఆలోచిస్తే..... దేవుడు ఆత్మలకు తండ్రి. భూమిమీద ఉన్న ప్రతి జీవికి ఆత్మ అనేది ఉన్నదని దేవుడు లేఖనాల్లో బయలుపరుస్తూనే ఉన్నారు.

**★ జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవాహు నొద్ద ప్రవేశించెను.**

జీవం ప్రతి జీవికి ఉంది. మరి మనకున్న ప్రత్యేకతేంటి? దీనిక్కూడా బైబిలే సమాధానమిస్తుంది. ఎందుకంటే దేవుడు సమాధానానికి కర్త. మనం జీవాత్మ కలిగియున్న వారము. అది చెప్పిన దేవుడు నమ్మదగినవాడు. కాబట్టి మనము జీవాత్మ కలిగియున్నామని బైబిల్లో చెప్పబడింది. అందువల్లే మనం ప్రత్యేకించబడినవారమని గ్రహించాలి. ప్రతి జీవిని భూమి చేసింది. మనలను మాత్రం దేవుడు తన పోలిక చొప్పున తన స్వరూపమున చేసి నాసికా రంధ్రములలో జీవాత్మ ఊదారని బైబిల్లో మాత్రమే చూడగలం.

**★ ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను**

మనలను ఎక్కడ ప్రత్యేకించారో చూసారా! ఆయన స్వరూపమందు నిర్మించబడ్డాముకాబట్టే ఆలోచించే శక్తి, శాసించే శక్తి, దేనినైనా సాధించే ఆలోచన మనిషికి మాత్రమే ఉంది. దాన్ని బట్టే మనుష్యుల్లో అభివృద్ధి. ఎందుకంటే దేవుడు నరునికి మాత్రమే "మీరు ఫలించి అభివృద్ధి చెంది విస్తరించండి'' అని చెప్పినట్లు బైబిల్లో చూస్తున్నాం. ఆ అభివృద్ధిలో లోపాల వల్లే నరజాతి అంతం మొదలైయింది. అభివృద్ధి దేవునిలో అయితే దేవుడు ఇంకా అభివృద్ధిచేస్తారు. గాని లోకంలో అభివృద్ధి చెందాలన్న యోచనతో దేవునికి అనేకులు దూరమైపోతున్నారు. దూరమైపోతున్నకొలది నరుడు నాశనానికి చేరువౌతున్నట్లే! దేవునికి విరుద్ధంగా చేసిన ఏ పనైనా నిలబడదు. అందుకే అనేకమైన ప్రకృతి వైపరిత్యాలు. దేవునిలో అభివృద్ధే మనకు మనవారికి శ్రేయస్కరమని మనం ఎరిగితే అదే మన అభివృద్ధికి తొలిమెట్టు. తదనుగుణంగా జీవిస్తూ క్రిందున్న దేవుని మాటను బట్టి ఆయన్ని స్తుతిద్దాం.

**★ ఆయన నిన్ను సృష్టించిన తండ్రికాడా? ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను.**

**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**

**మే నెల నుంచి ప్రతి నెల 10 మరియు 25వ తేదీల్లోపలే క్రైస్తవనాడు రెండు పేపర్లు పాఠకుల చేతుల్లో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం. దేవుని దయతోబాటు మీ ప్రార్థనా సహకారాలు మాకు మరింత అవసరం. ప్రార్థనలతో సహకరిస్తారు కదూ...! -ఎడిటర్.**

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU** ON LINE A/C
Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

సం॥ చందా ₹ **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు సంప్రదించండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

# ఫిబ్రవరి ప్రాముఖ్యత.. నాడు!

➤ క్రీ.శ. 1836లో రామకృష్ణ పరమహంస జననం. ఆయన అసలు పేరు గంగాధర్ చటోపాధ్యాయ. **ఫిబ్రవరి 18**

➤ క్రీ.శ. 1473లో భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ కూడా పరిభ్రమిస్తుందని ప్రతిపాదించిన నికొలస్ కోపర్నికస్ రాయల్ ప్రష్యాలో జన్మించారు. **ఫిబ్రవరి 19**

➤ క్రీ.శ. 1987లో మిజోరం భారతదేశపు 23వ రాష్ట్రంగా, అరుణాచల్‌ప్రదేశ్ 24వ రాష్ట్రంగా అవతరించాయి. **ఫిబ్రవరి 20**

➤ క్రీ.శ. 1878లో కనెక్టికట్(అమెరికా) రాష్ట్రంలోని న్యూహావెన్ నగరంలో ప్రపంచంలోనే మొట్టమొదటిగా ఓ టెలిఫోన్ డైరెక్టరీ ప్రచురితమైంది. అందులో పేజీల సంఖ్య 1. ఆ నగరంలో ఫోన్ సదుపాయం కలిగిన 50 మంది పేర్లు మాత్రమే అందులో ఉన్నాయి. **ఫిబ్రవరి 21**

➤ క్రీ.శ. 1944లో మహాత్మగాంధీ జీవితభాగస్వామి కస్తూర్బా గాంధీ మరణించారు. **ఫిబ్రవరి 22**

➤ క్రీ.శ. 1893లో 'డీజిల్ ఇంజిన్'ను రూపొందించిన రుడాల్ఫ్ డీజిల్(జర్మన్) దానికి పేటెంటు హక్కులు పొందాడు. **ఫిబ్రవరి 23**

➤ క్రీ.శ. 1739లో కర్నాల్ యుద్ధంలో మొఘల్ చక్రవర్తి ముహమ్మద్ షాను నాదిర్షా ఓడించాడు. అప్పుడు ఢిల్లీ నగరాన్ని దోచుకొని సర్వనాశనం చేసిన నాదిర్షా పోతూపోతూ నెమలిసింహాసనాన్నీ, కోహినూర్ వజ్రాన్నీ వెంట తీసుకువెళ్లాడు. **ఫిబ్రవరి 24**

➤ క్రీ.శ. 1836లో రివాల్వర్‌ను కనిపెట్టిన శామ్యూల్‌కోల్ట్ దానికి పేటెంటు హక్కులు పొందాడు. **ఫిబ్రవరి 25**

➤ క్రీ.శ. 320లో గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించిన మొదటి చంద్రగుప్తుడు తన తండ్రి ఘటోత్కచుడి అనంతరం సింహాసనాన్ని అలంకరించాడు. ఈయన పరిపాలనా కాలాన్నే 'స్వర్ణయుగం'గా భావిస్తారు. **ఫిబ్రవరి 26**

➤ క్రీ.శ. 1951లో అమెరికన్ రాజ్యాంగంలో ఇరవైరెండో సవరణకు ఆమోదం లభించింది. దానిప్రకారం ఏ అభ్యర్థీ రెండుసార్లకు మించి అధ్యక్షపదవి చేపట్టకూడదు. **ఫిబ్రవరి 27**

➤ క్రీ.శ. 1918లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ప్రతిష్ఠాత్మక రాయల్‌సొసైటీలో సభ్యుడయ్యారు. **ఫిబ్రవరి 28**

## టిప్స్

* ఇంట్లో తయారుచేసే బిస్కెట్లు ఎక్కువ రోజులు కరకరలాడాలంటే.. మైదాకు చెంచా బియ్యం పిండి కలిపి చూడండి.

* తెల్లని గోడలపై పడిన ఇంకుమరకల్ని తొలగించాలంటే.. ముందుగా ఆ ప్రాంతాన్ని టూత్‌పేస్టుతో రుద్ది ఆ తరవాత తడి వస్త్రంతో తుడిచేస్తే చాలు.

* అలంకరణ కోసం ఉపయోగించే పూల కూజాల్లో కొద్దిగా వంట సోడా వేస్తే పూలు తాజాగా ఉంటాయి.

* వంటగట్టును తుడిచేటప్పుడు ఆవనూనెలో అద్దిన వస్త్రంతో తుడిస్తే ఈగల సమస్య ఉండదు.

* అయిపోయిన టూత్‌పేస్ట్ ట్యూబ్‌ని వేన్నీళ్లలో వేస్తే చివరి వరకు వినియోగించవచ్చు.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

ప్రధాన కార్యాలయము
క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

**చదవండి! బలపడండి!! అనేకులతో చర్చించండి!!! మా కోసం ప్రార్థన చేయండి!!!!**

ఈ శీర్షిక ఇప్పటికే పాఠకులనెంతో బలపరచిందని తెలిసింది. అవును! బైబిలును గూర్చి క్రైస్తవేతరుల్లోనే గాక క్రైస్తవుల్లో కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వాటికి 'క్రైస్తవనాడు' ద్వారా ఇస్తున్న జవాబులు సేవకులను కూడా బలపరుస్తుయనీ తెలుస్తోంది. అయితే మీకో విన్నపం... మీరు తెలుసుకున్న జవాబులను మీకు వీలున్నంత మట్టుకు అందరితోను పంచుకోండి. అందువల్ల మరెందరో ఆయా జవాబులను ఎరిగేందుకు అవకాశముంటుంది. తద్వారా విమర్శనా దృష్టితో బైబిలును గూర్చి అజ్ఞానముగా మాట్లాడువారికి సమాధానం చెప్పుటయేగాక మనలోనూ అనేకులు 'వాక్యం'లో బలపడగలరు.

**<u>గమనిక</u>:** ఈ మధ్యే 'బైబిలు బాగోతం' అన్న పుస్తకాన్ని ఓ సహోదరుడు తెచ్చి యిచ్చారు. అందు ఆ రచయిత అనేక ప్రశ్నలను లేవనెత్తి విమర్శించారు. వాటికి సమాధానాలు త్వరలో వరుసగా ఇస్తాం. మేము స్పందించి జవాబులిచ్చుటకు ఓ బలమైన కారణముంది. అదేదనగా ఆ పుస్తక రచయితైన కోనా వీరబ్రహ్మం ఆయా బైబిలు కాలేజీలు పేర్లతో సహా తాను చదివిన బైబిలు డిగ్రీలను, సంవత్సరాలను కూడా 'బైబిలు బాగోతం' పుస్తకంలో ప్రచురించారు. ఆ వివరాలతోబాటు ఆయన లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి జవాబులు త్వరలో.... వాక్యాసక్తులైన వారికోసం!

'క్రైస్తవనాడు' వ్రాసిన ఉత్తరానికి 'బైబిలు బాగోతం' పుస్తక రచయిత 'కోన వీరబ్రహ్మం' స్పందించారు. 'క్రైస్తవనాడు' జవాబులపై ప్రత్యుత్తరమివ్వటానికి అవకాశమివ్వమన్నారు. తప్పనిసరిగా వారికా అవకాశం 'క్రైస్తవనాడు' ఇస్తుందని సంతోషంతో తెలియజేస్తున్నాం.

# సత్యసువార్త చాటుదాం....



సహోదరి **వివేకవతి. జో** విజయనగరం

అల కాకోలం విన్నది - ఏలియాకు - ఆహారం - అందించమన్న
మన అత్యున్నత దేవుని - ఆదేశమును.

అడవిలోన మృగరాజు - విన్నది - సింహపుబోనులో -
సంరక్షించమన్న
మన సర్వేశ్వరుని ఆనను.

అలల హెూరెత్తించు - సముద్ర తుఫాను విన్నది - ఆగి
నిమ్మళించుమన్న
మన సర్వోన్నతుని - సత్యవాక్కులను.

అలనాడు సముద్రమత్స్యమం విన్నది - సముద్రాన త్రోయబడిన
యోనాను - మ్రింగి వేయమన్న - మహిమాన్వితుని ఆదేశమును.

అపర సృష్టకర్తయైన - ఆది దేవుని - ఆనను - మనుజులెందుకు
-వినకున్నారు? సత్య సువార్త చాలుమన్న - సత్యవాక్కులను?
అందుకే - పదండి ముందుకు - సకల లోకానికి -
సత్య సువార్త చాటుదాం.




# జీవితాంతం లేనోళ్ళేనా?!

ప్రార్థనలో దేవున్ని ఎల్లప్పుడు అది ఇది కావాలంటూనే మీ జీవితం గడిచిపోతుందా? అయితే మీరు 'అడుక్కుంటున్న' వారే అంటున్న పెద్దల మాటను గురించి ఆలోచించండి. ఒక వ్యక్తి ఇంకోవ్యక్తిని ఏదైనా అడిగాడంటే అది ఆ వ్యక్తి దగ్గర లేనట్లే కదా! ఉండి అడుక్కున్న వారు దౌర్భాగ్యులే. వీరిని గురించి మాట్లాడుటే అనవసరం. దేవునిని అడిగే వారందరికి వారేమి అడుగుతున్నారో అది వారి దగ్గర లేనట్లేకదా. జీవితాంతం వరకు దేవునిని అడుగుతూ 'పోతే' ఎవరికైనా ఏం ప్రయోజనం. అందుకేనా దేవుడు ఈ జీవితాన్ని మీకిచ్చింది? ఆలోచించాలి. 'అడుక్కుంటున్న వారు' అన్న పదం వినుటకే మనకు మనసొప్పదు. అవునా? కాదా? మీరూ ఆలోచించండి. 'మనమేమి అడిగినా' దేవుడు మనకిస్తారని మనకు తెలిపింది యేసుకీస్తు ప్రభువు. ఆయన మాటలు జీవముగలవి. వాటికి మరణం లేదు. అంటే అవి జరిగేవే గాని జరక్కుండా పోయేవి కావని మన మెరుగుదుము. అయితే వాక్యాలను చదువునపుడు అక్షర దోషం లేకుండా జాగ్రత్తగా చదవాలి. చదివిన దాన్ని గ్రహించేందుకు ధ్యానించాలి. యేసు చెప్పిన మాటలను పరిశీలిద్దాం....

**★ మీరు నా నామమునుబట్టి దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దాని చేతును.**

పై వాక్యంలో యేసుక్రీస్తు నామములో మనమేమి అడిగినను పొందుతామన్నదే అత్యధికులకు తెలిసిన సంగతి. కొందరి బోధలు అలాంటివి. మరి! కానీ యేసు అక్కడలాంటి వాగ్దానం మనకివ్వలేదు. ఆయన నామమున మనమేది అడిగినా మన తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తునందు మహిమ పరచబడాలనే ఇస్తున్నారు. పై వాక్య భావము అదే. ఇప్పుడాలోచించండి... ప్రతి దినం మీరెన్నో లోక సంబంధ విషయాలలో అవసరమైనవెన్నో అడుగుతుంటారు. అడుగుట తప్పని నా అభిప్రాయం కాదు. అడిగిపొందిన వాటివల్ల యేసుక్రీస్తు ద్వారా దేవునిని మీరెంతవరకు మహిమ పరచగలుగుతున్నారు. అలా మహిమ పర్చబడేందుకు మీరడిగినవి ఉపయోగించనప్పుడు దేవుడు వాటిని మీకెందుకివ్వాలి? మనింటికొచ్చి అడుక్కొంటున్న ముష్టివాడు సహితం ఏదో ఓ మాటతో మనకు కృతజ్ఞత చెప్తాడు. కొందరైతే దీవించేస్తుంటారు. మనమిచ్చిన సామాన్యమైన 'దానం' అది. దానికే అంత ప్రతిస్పందన ముష్టివాడు కనపరిస్తే అనుదినం దేవున్ని అడుగుతూ సొంతవసరాలు తీర్చుకొంటూ దేవుని కృప, దీవెన, ఆశీర్వాదం అంటూ బ్రతికేస్తూ దేవునిని యేసు ద్వారా మహిమపర్చాలన్న సంగతిని మరచుట కడుశోచనీయం.

ప్రియులారా! ఇది చదివిన తరువాతైనా దేవుడు మీకేమి ఇస్తున్నా అవి కేవలం మీ ఒక్కరికే అనుకొనుట అవివేకమని తెలుసుకోండి. ఒకప్పుడు మీరున్నట్లు అనేకులు ఈ లోకంలో ఇప్పుడు కష్టాల్లో ఉండొచ్చు. వారికి సహకరించేందుకే దేవుడు మీకిచ్చారని గ్రహించుట దేవుని ప్రేమించువారి లక్షణం. మీకిచ్చిన దాంతో ఒకప్పుడు మీరెట్టి శ్రమలు దాటొచ్చారో అట్టి శ్రమలందున్న వారిని ఆదుకొంటారన్నదే దేవుని చిత్తమని ఎరగండి. ఇక్కడ మీకో సందేహం రావొచ్చు! మాకిచ్చినట్లే దేవుడు వారికీ ఇస్తాడేమోనని. అందరిలోను నాయకత్వ లక్షణాలుండవు. అందరూ 'ఇచ్చే' గుణం కలిగుండరు. మీరు శ్రమల్లో ఉన్నప్పుడు కూడా మీకున్న దాంట్లోనే దేవుని మహిమ పర్చారేమో ఓ సారి గుర్తుచేసుకోండి. కాబట్టే దేవుడు మిమ్మల్ని ఎంచుకొని మీ అక్కరకు మించినంత మీకిచ్చాడని గుర్తుంచుకోండి. మీ అక్కర తీరిన తర్వాతైనా అక్కరగలవారి అక్కరలు తీరుస్తారని నమ్మిన దేవుని మోసగించక ఆయన కోరికను తీర్చాలి. అందుకు విరుద్ధంగా ప్రవర్తించి కోట్లకు పడగలెత్తిన మినిస్ట్రీల వారెందరో తమ ధర్మాన్ని, ఆధిక్యతలను లోకంలో పోగొట్టుకొంటున్నారు. ఎందరో తమ వారిని తమ తదనంతరం మినిస్ట్రీలను నడిపేవారిగా తయారు చేసుకోలేక పోయారు. తమ కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకొంటున్నారు. అందుక్కారణం దైవోగ్రతయే అంటున్న లేఖన ప్రేమికుల, విజ్ఞుల మాటలను ఇప్పటికైనా చెవిన పెట్టండి.

కుటుంబ సాక్ష్యం పోగొట్టుకొంటే యేసు ద్వారా దేవున్నెలా మీరు మహిమ పరచగలరు. అయినా సరే తగుదునమ్మా అంటూ మీరు దేవున్ని మహిమపర్చడానికి బయల్దేరినా ఇబ్బందులు ఎదురవ్వచ్చు... జాగ్రత్త సుమా!

ఎవరైనా మిమ్మల్ని ఆ సమయంలో ప్రశ్నించి నిలదీయొచ్చు. మీ బ్రతుకులే బాగాలేవు, యేసు మిమ్మల్నే బాగుచేయలేదు, మీ కుటుంబస్థులకే మంచి సాక్ష్యంలేదు, అసలు మీకే మంచి సాక్ష్యం లేదు ఇక మీరేంటి మాకు చెప్పేది? అన్న ప్రశ్నలు వేస్తే మీ జవాబేంటి? ఆలోచించాలి. మంచి సాక్ష్యంతో యేసుక్రీస్తు ద్వారా మన తండ్రియైన దేవుడు మహిమపరచబడాలంటే వాక్యంలో ఉన్నట్లు యేసుక్రీస్తు నామములో దేవున్ని అడిగి మనం పొందిన వాటితో దేవున్ని మహిమపర్చాలి. తద్వారానే మనకు మహిమ. ఇది గుర్తించుటే క్రైస్తవ లక్షణం. ఆ లక్షణం మీకుందో లేదో చూచుకోండి. విదేశీ, స్వదేశీయులచే దేవుడు ఆయాచితంగా ఇప్పించిన, ఇప్పిస్తున్న సొమ్ములతో ఆస్తులు కూర్చకండి. విలాసాలు వెలగబెట్టకండి.లోకస్థుల వెంట తిరగకండి. లోకాన్ని దేవునివైపు చూచేవారిగా మనందరి ప్రవర్తన ఉండాలన్నది గ్రహించండి. లేదా! **'నేను వారి ప్రవర్తన ఫలమును వారనుభవింపజేసెదను'** అన్న దేవుని వాక్యాన్ని బట్టి ప్రవర్తనకు తగిన ఫలం అనుభవింప జేస్తారన్నది గ్రహించాలి. అందుకు నిదర్శనంగా అనేక సాక్ష్యాలు మనకు విన్పడుతుంటాయి, కన్పడుతుంటాయి. వారిని బట్టియైనా జాగ్రత్తపడాలి. దేవుడిస్తున్నదాంతో యేసుక్రీస్తు ద్వారా దేవుని మహిమ పరుస్తున్న అనేకులు 'లోకంలో' చిన్నవారైనా ఎంతో ఘనంగా జీవిస్తూ తమ మహిమను దేవుని కృపతో విస్తరించుకుంటున్నారు. తామున్న చోటునుండి అలా... అలా... తమ వెలుగును దేవుని వలన ప్రకాశింపజేసుకొంటున్నారు. అట్టి విధంగా మనం ఉంటే మన వెలుగు ఎంతదూరం వరకూ విస్తరిస్తుందో మనకే తెలియదు. అది కేవలం దేవుని ఉచిత కృప. అట్టి ప్రకాశాన్ని క్రైస్తవనాడు యెడలను తద్వారా మా యెడలను విస్తరింపజేస్తున్న 'దేవునికి స్తోత్రం'.

ఎవరైనా ఇప్పటి వరకు దేవుడు మనకిచ్చిన దానికి 'తగిన' విధంగా ఆయన్ను మహిమపరుస్తున్నామా? లేదాయన్నది సరిచూసుకోవాలి. అలా ఇచ్చిన దానికి 'తగిన' విధంగా దేవుని సువార్తాపరిచర్యలను జరిగించని ప్రతివారూ దేవుని సొమ్ము దొంగిలించినవారే! తద్వారా దైవదృష్టిలో దొంగలుగా పరిగణింపబడతారు. ప్రభువు వెంట ఉంటూ తిరిగిన 'యూదా ఇస్కరియోతు' సేవా సొమ్మును దొంగిలించినవాడే. సాక్ష్యం పోగొట్టుకున్నవాడే. కాబట్టి దేవుడిచ్చిన సొమ్మును దైవ చిత్తానుసారంగా వాడాలి. తద్వారా దేవుడు మహిమపర్చబడాలి. సేవలో మీరు యూదా ఇస్కరియోతులుగా మిగిలి 'పోకండి'! ఇస్కరియోతు యూదా వలే మీరు మారితే... నరకం ఇక్కడ భయం! నిత్య నరకం అక్కడ ఖాయం. ఇక్కడ మారేందుకైనా అవకాశముందని గుర్తించి మారు మనస్సుపొందండి. అలా మీరు మారకుంటే మీచే ప్రకటించబడుతున్న పరలోక, నరకాల్లో మీకు నరకమే ఖాయం! నరకంలో మారేందుకు అవకాశమే లేదు. అందువల్ల ఇక్కడ జీవించి ఉండగానే చేయాల్సినవన్నీ చేసి ముగించండి. లేకుంటే....

**★ నీవు పోవు పాతాళమునందు పనియైనను ఉపాయమైనను తెలివియైనను జ్ఞానమైనను లేదు.**

ఈ జీవిత కాలంలోనే లేఖనాలను గౌరవించి ఆచరించాలి. అనేకులకు సాక్ష్యంగా ఉంటూ వారికి మాదిరిగా కన్పడాలి. తద్వారా వారూ తమ బ్రతుకులను క్రీస్తు సేవలో తరింపజేసుకోవాలి. ఆలాగున జీవించువారే క్రైస్తవులు. ఎదుటి వారు క్రీస్తును అంగీకరించేందుకు లోకంలో తమ జీవన విధానాలు అడ్డుపడకుండేట్లు జాగ్రత్త వహించువారే క్రైస్తవులు. క్రీస్తును అంగీకరించు వారికి తమ బ్రతుకులు, బోధనల ద్వారా మార్గము సరాళపరచువారే క్రైస్తవులు. అవునంటారా? కాదంటారా? మీరు అవునంటారన్నదే నా నమ్మకం. మీ స్పందన ఉత్తరం ద్వారా తెలియజేయండి. పరిచర్యను ప్రోత్సహించండి. మీ ఉత్తరాలే మాకెంతో ఆదరణ.

**<u>లోకోక్తి</u>: పరమాత్మ గాలిపటంలా దూరంగా ఉన్నా, భక్తి అనే దారం మన చేతిలో ఉంటే గాలిపటంలా ఆయన మన స్వాధీనంలో ఉన్నట్లే.**

## యేసు చేసిన, చేయమన్న పరిచర్యలంటే ఇవేనా...?

**❑ ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు! ❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు! ❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్లు అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు! ❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్తమంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని.. ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు! ❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు! ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, స్వస్థత లేక బాగుపడిన వారి అడ్రసు మాత్రం చెప్పరు.**

*రాబోవు క్రైస్తవనాడుల్లో పై వాటికి సంబంధించిన వివరణలు వరుసగా వస్తాయి. చదవండి! అలాంటి వారిని నిలబెట్టి ప్రశ్నించి, సరిచేయండి!!*
*మీ దృష్టిలోనూ ఇప్పటికే ఎవరైనా అలాంటివారు ఉంటే మాకు వెంటనే తెలియజేయండి.* *- ఎడిటర్*

**ఇశ్రాయేలీయులు హీనదశ కొచ్చాకే దేవుని ప్రార్థించారు! మనమలా ఉండరాదు.**
**- పాస్టర్ ఎల్.ఎమ్.పి.ఎస్.కుమార్ (పెదగుమ్ములూరు,విశాఖ)**

# Rakshana Tours & Travel Agency

Regd. by the Govt. of A.P., Regd. No. 1196/2010

"Pray for the peace of JERUSALEM : May they prosper who love you" Psalm 122 : 6

## BIBLICAL STUDY TOUR & PILGRIMAGE


GETHSEMANE


SOLOMON'S TEMPLE MT. MORIA


ST. PETER'S BASILICA (TOMB)

ISRAEL I EGYPT I PALSES INE I JORDAN

1 2, 10, 9 days - 7 Times in a Year

Visiting more than 165 Major Historical, Archaeological and Biblical Holy Places from Genesis to Revelation following the route of Exodus and the foot steps of our Lord JESUS CHRIST

Inclusive of Air Tickets, VISA, Border Taxes, Transfers, 5*, 4* & 3* Hotel Accommodation, AC Coaches, Buffet Breakfast, Lunch, Dinner, Entry Fee t all the paid sites, Boat Ride in Sea of Galilee, Peter's Fish Lunch, Nile Cruise Dinner, Tips to Driv rs and Guides, Porterages (No Hidden Cost)

FOOT STEPS OF ST. PAUL

SYRIA | TURKEY | GREECE | PATHOS | RHODES GRETE | SATORINI | ROME | VATICAN

Once in Year // 17 Days

Visiting all the important Places of 4 Missionary Journeys of St. Paul mentioned in the Acts of the Apostles & The Seven Churches of Book of Revelation


GOLGOTHA


EGYPTIAN PYRAMIDS


ST. PAUL'S BASILICA

All tours organized by

INTERNATIONAL INSTITUTE OF BIBLICAL THEOLOGY, Chennai

With The World Renowned Evangelist and the Bible Scholar REV. DR. SHOWRY BABU KONA

(Israell Govt. Ministry of Tourism's Goodwill Ambassador)

* Baptisms will be given at River Jordan
* Certificate will be issued by the Ministry of Tourism, Israel
* No Arab Muslim Tour Guides with us
* No Duplicate Places will be shown
* For Church Groups special packages are available

రక్షణ టూర్స్ & ట్రావెల్ ఏజెన్సీ

48-8-20/7, మొదటి అంతస్తు, శ్రీ శాంతా కాంప్లెక్స్,
8వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం - 530016

Rakshana Tours & Travel Agency

# 48-8-20/7, 1st Floor, Sri Santa Complex,
8th Lane, Dwarakanagar, Visakhapatnam-530016

Cell : 9949284604, Land No : 0891-3058055,3058033 E-mail : rakshnagroup2011@gmail.com


## టిప్స్

* నిమ్మరసం, నీలిమందు కలిపిన నీళ్లలో ముంచిన వస్త్రంతో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు తుడిస్తే అవి కొత్తవాటిలా ఉంటాయి.

* గిన్నెడు వేపాకు రసానికి పావు వంతు కొబ్బరి నూనె చేర్చి గోరువెచ్చగా చేసి మోకాళ్లకు మర్ధన చేయాలి. ఇలా చేస్తే మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

* ఉల్లిపాయలు తరుగుతున్నప్పుడు ఆ ఘాటుకు కన్నీళ్లు వస్తుంటాయి. ముందుగా వాటిని కాసేపు నీళ్లలో ఉంచి, ఆపై తరిగితే ఈ బెడద ఉండదు.

* పులిహోర చేసేటప్పుడు అన్నం ఉడికే సమయంలో చెంచా నెయ్యి కానీ వేస్తే అన్నం ముద్ద కాకుండా పొడిపొడిగా వస్తుంది.

**ఆత్మలను సంపాదించమని సేవకులకు దేవుడాజ్ఞఇస్తే అభిమానులను సంపాదించుకొంటున్నారు - బ్రదర్.పి.ఉపేందర్**

**మీ ధనం మిమ్మల్ని బాధిస్తుందా లేక సమాధానంగా జీవిస్తూ అనుభవిస్తున్నారా? - బ్రదర్. రత్నకుమార్, (గుంటూరు)**

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు ❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది. ❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ.

మొదలగు అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! (రాష్ట్రమంతా ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. రాజధానిలో అధికంగా ఉన్నారని తెలుస్తోంది. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే క్రైస్తవనాడు కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆయా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! క్రైస్తవనాడు సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం.

-ఎడిటర్



బైబిలుపై అనేకులకున్నసందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవునిలో (వాక్యంలో) బలపడితేనే ఆశీర్వాదం

-వైకెయార్

★ తమ్మును తామే మెచ్చుకొను కొందరితో జతపరచుకొనుటకైనను వారితో సరిచూచు కొనుటకైనను మేము తెగింపజాలము గాని, ' వారు తమలోనే యొకరినిబట్టి యొకరు ఎన్నికచేసికొని యొకరితోనొకరు సరిచూచుకొనుచున్నందున ', గ్రహింపులేక_ యున్నారు.

దేవునిలో అనగా వాక్యంలో అనేకులు ఎదుగకపోవుటకు కారణం వారు వారికంటే తెలిసిన వారి దగ్గరకు వెళ్లి చర్చించరు. వారిలో వారే తమకు తెల్సిందే గొప్ప విషయంగా పరిగణించి మురిసిపోతూ అతిశయిస్తుంటారు. వారిలో ఎవరో ఒకర్ని పొగడుకొంటూ అల్ప సంతోషులుగా మిగిలిపోతుంటారు. మరింత తెల్సుకోనేందుకు ఎవరినైనా ప్రశ్నించుటకు సంకోచిస్తుంటారు. తమను వారు చిన్న చూపు చూస్తారేమోనన్న సందేహంలో కొట్టుమిట్టాడుతుంటారు. తద్వారా దేవునిలో సంపూర్ణులగుటకు ప్రయత్నించరు. ముందుకు సాగరు. ఎక్కడున్న జీవితాలు అక్కడే ముగిసేటట్లు నిర్వీర్యంగా బ్రతికేస్తుంటారు. ఇలాంటి వారెందర్నో మీరు ఇప్పటికే చూసి ఉండొచ్చు. ఒకవేళ మీరే అట్టి కోవకు చెందినవారైతే వెంటనే మారండి. దేవుని గురించి తెల్సుకోనేందుకు వాక్యానక్తి కలిగి ఉండండి. మీకంటే వాక్యాన్ని ఎరిగినవారుగా ఎవరైనా కనబడితే ప్రశ్నించండి. వారిచ్చిన జవాబులు లేఖనానుసారంగా ఉన్నవా లేవాయన్నది పరీక్షించండి. లేఖనానుసారంగా ఉంటే వారిని గౌరవించండి. మరిన్ని ప్రశ్నలు వారికి సంధించండి. జవాబులు రాబట్టి దేవునిలో బలపడండి. మీరు ఎరిగింది అవి తెలియని అనేకులకు తెలియబర్చండి. అప్పుడు చూడండి! దేవుడు మిమ్మల్ని ఎంతగా ఆశీర్వదిస్తారో! లోకంలో మనకేది ఉన్నా, లేకున్నా మన మహిమ మనం కలిగియున్న లేఖన బలాన్ని బట్టి అంతకంతకూ విస్తరిస్తూపోతుంటుంది. అందుకు మా జీవితాలే ప్రత్యక్ష సాక్ష్యాలు. అలా చెప్పుకొనే భాగ్యాన్ని మాకిచ్చిన ' దేవునికి స్తోత్రము'. ఇది మాకే కాదుగాని పై వివరణలో వలే ఉన్న అందరి జీవితాల్లోనూ దేవుడు కన్పరచగలరు. దేవునిలో మహిమ పర్చబడాలంటే సువార్త ప్రకటిస్తూ, మనకున్నంతలోనే అవసరం ఉన్న వారికి సహకరిస్తుండాలి. అట్టి వారిని గురించి లోకానికి ఘనంగా తెలియజేయుట దేవునికిష్టం. ఆయన పని అది. మనము ఆయన పనిచేస్తే, మనపనులు ఆయన చేస్తారని నమ్మటే విశ్వాసం. క్రైస్తవనాడు మొదట్నుంచి చెబుతున్నదిదే! కాబట్టి దేవుడే మనకోసం ఆలోచించి, తన కోసం మన యెడల పనులు నెరవేరుస్తుంటే ఈ లోకంలో మన జీవితాలు ఎంతో ధన్యమవుతాయి. లోకంలో గుర్తించబడి మహిమ పర్చబడతాయి. ఇలా ఆలోచిస్తుంటేనే మనసు ఎంతో ఉప్పొంగిపోవుట లేదూ.....! అందుకు 'దేవునికి స్తోత్రము'

**లోకోక్తి:** తప్పు చేశారని ప్రతి ఒక్కరినీ ద్వేషిస్తూపోతే తుదకు ప్రేమించడానికి ఎవరూ మిగలరు.

## టిప్స్

✻ పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం పూస్తూ ఉంటే వారం వరకు తాజాగా ఉంటాయి.

✻ ఇంగువ గడ్డ కడితే.. ఆ డబ్బాలో నాలుగు పచ్చి మిరపకాయలు వేస్తే పొడిగా అవుతుంది.

✻ దుస్తుల మీద బురద మరకలు పడితే వాటిని బంగాళాదుంప ఉడికించిన నీళ్లలో నానబెట్టి ఉతికితే మరకలు వదులుతాయి.

✻ కూరలో ఉప్పు ఎక్కువైందనిపిస్తే.. అందులో కాస్త పచ్చికొబ్బరి తురుము వేయండి.

✻ గ్లాసు అడుగుభాగంలో టీ, కాఫీ మరకలు మిగిలిపోతే... వాటిలో నిమ్మరసం, ఉప్పు వేసి నానబెడితే చాలు.

**క్రైస్తవ డైరెక్టరీలు** జాతీయ, అంతర్జాతీయ క్రైస్తవ డైరెక్టరీలు, దేవుని సేవకు సంబంధించిన ఏ కార్యక్రమాలకైనా సలహాలు, సహాయం కావలసినవారు, వాక్యపరిచర్య, సేవకుల సహవాస కూడికలు, సంఘాభివృద్ధి కార్యక్రమాల కొరకు మరియు దేవుని సేవలో ఎదుగుదల లేనివారు సంప్రదించండి.
సైమన్ డేనీ
ఫోన్: 9247181897, 9395119954.
1-310-2/బి, మురళీకొండ, ఎంప్లాయీస్ కాలనీ, బొమ్మూరు, తూ.గో.జిల్లా-533124.

**లోకోక్తులు :** ❖ తలుపుతీస్తే పంజరంలో చిలుక ఎగిరిపోతుంది. తొమ్మిది తలుపులు తీసి ఉన్న శరీరంలో చిలుక ఏ క్షణంలోనైనా ఎగిరిపోవచ్చని జ్ఞానంతో మనిషి ప్రవర్తించాలి.


❖ ఆదర్శం నిలుపుకోలేని మనిషి అభివృద్ధి సాధించలేరు.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




✻ బైబిల్‌ని మొదటి సారి ఇంగ్లిష్‌లోకి అనువధించింది 1382లో. ఆ పనిచేసింది జాన్ విక్లిఫ్ అనే వ్యక్తి.



✻ కుడి ఊపిరితిత్తి ఎడమ దానికంటే ఎక్కువ గాలి పీల్చుకుంటుంది.


✻ ఎక్కువ బ్యాంకు దోపిడీలు జరిగేది శుక్రవారం అని ఒక సర్వేలో వెల్లడైంది. అది కూడా తొమ్మిది నుంచి పన్నెండు గంటల మధ్యే. ఆ రోజు, ఆ సమయం ప్రత్యేకించి నిర్ణయించుకున్నారో లేదో కాని, చాలా సంఘటనలు ఆ రోజే జరగటం కాకతాళీయమేనని కూడా ఆ సర్వేలో వెల్లడించారు.





✻ తోక చుక్కలు సూర్యుడికి దగ్గరవుతున్న కొద్దీ వాటి తోక పొడవు పెరుగుతుంటుంది. కొన్ని తోకచుక్కల పొడవు కోటి కిలోమీటర్లు ఉంటుంది.

✻ ఇటలీలోని సియాన్‌లో వేశ్యలు 'మేరీ' అనే పేరు పెట్టుకోవటం చట్ట విరుద్ధం. ఆ పేరుతో వ్యభిచారం చేసే మహిళలను కఠినంగా శిక్షిస్తారు.



అమెరికాలో తొలిసారి డాలర్ వినియోగంలోకి వచ్చింది 1794లో. మొట్టమొదటి అమెరికా డాలర్ నాణెం వెండితో తయారయింది

✻ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మొదట ఓ చిన్న కాఫీషాప్‌గా ప్రారంభమైందట.

✻ ఆంగ్ల అక్షరం 'ఏ'తో మొదలయ్యే అన్ని దేశాల పేర్లు 'ఏ'తోనే ముగుస్తాయి. అలా ముగిసిపోని ఒకే ఒక్క దేశం ఆఫ్ఘనిస్తాన్.

✻ నైలునది పొడవు 6695 కిలోమీటర్లు.

✻ అంగారకుడి పై నుంచి చూస్తే భూమి కూడా చంద్రుడి లాగా రోజుకో రకంగా కనబడుతుంది. అంటే చంద్రవంక లాగా భూవంక అనొచ్చన్నమాట.

✻ బాగా చెక్కెర కలిపిన నీళ్లలో కోడిగుడ్డు వేస్తే తేలియాడుతుంది.



ఐదువందల మందిలో ఒకరికి ఒక కన్ను నీలం రంగులో, మరో కన్ను బ్రౌన్ కలర్‌లో ఉండే అవకాశం ఉంది.



✻ అమెరికా జాతీయ జెండాను ఎవరు కనిపెట్టారో స్పష్టంగా ఎవరికీ తెలియదట.



✻ మైఖేల్ జాక్సన్‌కు ఇష్టమైన కార్టూన్ పాత్రలు... మిక్కీ మౌస్, పీటర్ పాన్.

✻ గద్దలో ఎంతో శక్తి ఉంటుంది. అది జింకపిల్లను చంపి, దాన్ని కాళ్లతో పట్టుకుని గాల్లో ఎగిరిపోగలదు



RNI APTEL /2006/ 17980





ఆరార్కే మూర్తి - చైర్మన్

RRK'S SPIRITUAL AND CHARITABLE TRUST

మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి. 1 కొరింథి 15:58

ప్రియమైన పాఠకులకు,
యేసు నామమున శుభములు.

దేవుడు నాకిచ్చిన దర్శనమును బట్టి 2010 సంవత్సరం సెప్టెంబర్ 28 వ తేదీన **ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్** స్థాపించటం జరిగింది. ఈ సంస్థ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని మా ఆశ. అంతే గాక సమాజానికి శ్రేయస్కరమైన దాన ధర్మ కార్యక్రమాలతో పేదపిల్లలకు, విధవరాండ్రకు, వృద్ధులకు సహాయపడాలని మా కోరిక. ఈ సంస్థకు మేనేజింగ్ ట్రస్టీగా నా కుమారుడు రాయసం పృధ్వీరాజ్ సేవచేస్తున్నాడు. ఇంకా కొందరు సభ్యులు ట్రస్టీలుగా పనిచేస్తున్నారు. గనుక ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాల కోసం మీ అనుదిన ప్రార్ధనలలో జ్ఞాపకం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను. ప్రేరేపించబడిన వారు మీ విరాళములను యం.ఓ. ద్వారా, చెక్‌లు ద్వారా, డిడి ద్వారా గానీ ఈ క్రింది చిరునామాకు మాత్రమే పంపించగలరు.

దైవాశీస్సులు
క్రీస్తు నందు మీ - ఆరార్కే మూర్తి.
email: acharyarrk@yahoo.com
website: www.acharyarrk.com

*గమనిక :
ఆరార్కే గారి ట్రస్ట్‌కు, విజయవాడ నుండి ప్రచురింపబడుచున్న స్పందన ఆధ్యాత్మిక మాస పత్రికకు గానీ, సేవియర్స్ హార్ట్‌బీట్ మినిస్ట్రీస్‌కు గానీ ఎటువంటి సంబంధము లేదు.

ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్

भारतीय स्टेट बैंक State Bank of India With you - all the way

రామంతా పూర్ బ్రాంచ్,
హైదరాబాద్ - 13 ట్రస్ట్ అకౌంట్.
Trust A/C No. 314 813 56855

చిరునామా : 210, ఫేస్ 2, రాధాదేవి అపార్ట్‌మెంట్స్ నెహ్రూ నగర్, రామంతాపూర్, హైదరాబాద్ - 13
ల్యాండ్ లైన్ : 040 - 27030205 సెల్ నెం : 98859 21360, 8121713172.

# క్రైస్తవులకీ సంగతి తెలియాలి!

మిషనరీలుగా పిలువబడుతూ.... మీటింగులు పెడుతున్న వారు కొత్త వాహనం, బిల్డింగు లేక స్థలాలు కొన్నారంటే దానిక్కారణం... విదేశీయులు వీరి దగ్గరకైనా వచ్చుండాలి. లేకుంటే వీరైనా విదేశాలు వెళ్లాలి. ఇది అనేక కాపర్ల మాట. ఈ మధ్యే విశాఖ ప్రాంత వాసులైన సేవకులు కొందరు విదేశాలు వెళ్లొచ్చారు. వెంటనే కార్లు మార్చారు. కొత్తవి కొన్నారు. అలాగే బోధించేందుకు కొందరు విదేశీయులొచ్చారు....వెళ్లారు. వెంటనే మీటింగు లేర్పరచిన వారు కొత్త కార్లు కొన్నారు. వీరు ఎంతసేపు వీరి కుటుంబాల వారి కోసమే సేవకొచ్చిన ధనాన్ని వాడ్తారు గాని అనేకమంది అక్కరలు గల బీద సేవకులకు మాత్రం సహాయం చేయరని చెప్తుంటారు. <u>"నాడు అపోస్తలులు చేసి పరిచర్యకు నేడు వీరు చేస్తున్న దానికి అసలు పోలికేలేదంటూ"</u> తమ బాధను వ్యక్తపరుస్తుంటారనేక మంది కాపర్లు. క్రైస్తవులందరకీ ఈ విషయాలు తెలియజేయాలని వారి కోరిక. అందువల్ల ధన, వస్తు, వాహన, స్థలాలు కొనుట యందు ఆపేక్ష గల అట్టి వారికి బుద్ధి చెప్పొచ్చని అభిప్రాయపడుతున్నారు. విశ్వాసులు దేవుని వాక్యంలో ఎదుగుతూ బలపడితే మా బోటి కాపర్లకు మేలు జరుగుతుందంటున్నారు. అట్టి విశ్వాసుల సహకారంతో విదేశీయుల ధనంతో తమ పబ్బం గడుపుకుంటున్న మిషనరీల వారిని నిలదీసేందుకు అవకాశ ముంటుందని భావిస్తున్నారు. పరిస్థితులు గమనిస్తుంటే ఆయా కాపర్ల మాటల్లో అత్యధిక శాతం నిజం ఉందంటున్నారు సంఘాల్లో గల పెద్దలన్పించుకుంటున్న వారు. ఏదేమైనా దేవుని సేవ 'సక్రమంగా' జరగాలన్నదే క్రైస్తవనాడు కోరిక. మా కోరికను దేవుడు దీవించుగాక! మీరూ ప్రార్థించండి. దేవుడు తప్పక వింటారు. ఇప్పటికే అనేకుల ప్రార్థన విన్న దేవుడు తీర్పు మొదలుపెట్టారన్నది గత మూడున్నరేండ్ల నుండి జరుగుతున్న విషయాలను బట్టి అవగతం అవుతుంది.

*-కనకరాజు.వై*

**సౌందర్య చిట్కా :** శీతాకాంలోనూ ఎండవల్ల చర్మం కమిలి నల్లబడుతుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే... నాలుగు బాదంపప్పులను తీసుకుని మెత్తని పేస్టులా చేసి చెంచా మంచిగంధంపొడి, నీళ్లతో కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని ఆరాక చల్లనినీటితో కడిగేయాలి. ఇలా రోజు మార్చి రోజు చేస్తే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది.

## టిప్స్

✻ యాలకుల పొట్టును పారేయకుండా మెత్తగా పొడిలా చేసి టీ పొడిలో కలిపితే టీ కమ్మని వాసన వస్తుంది.

✻ డైనింగ్ టేబుల్ తేడిచే వస్త్రాల్లో మురికి తొలగిపోవాలంటే... వాటిని చాకలిసోడా కలిపిన వేడి నీటిలో గంటసేపు నానబెట్టి ఉతకాలి.

✻ చేతులకు కొంచెం నూనె రాసుకొని అరటిదూటను మజ్జిగలో తరిగితే జిగురు అంటకుండా ఉంటుంది.

✻ వెనిగర్‌లో ముంచిన పొడి కాగితంతో గాజు సామగ్రిని తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

**దేవుని వలన ధనవంతులు అవ్వాలనుకుంటున్నారా? మీ అంతట మీరే అవ్వాలనుకుంటున్నారా?**
**- (బ్రదర్. రత్నకుమార్, గుంటూరు)**

...నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము.
వైజాగ్ Vizag Blessed Family Festival
మార్చి 13
ప్రతి నెల కుటుంబ ఆశీర్వాద పండుగ
మీ కుటుంబంలో నిజమైన ఆశీర్వాదము కొరకు... పరిశుద్ధాత్మ దేవునితో ఒక సాయంత్రం!
2వ ఆదివారం సాయంత్రం 6 గంటలకు
కళాభారతి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం.
ప్రసంగికులు బ్రదర్. శామ్యూల్ కర్మోజి



యేసులో ఆనందం
అందరు ఆహ్వానితులే
వివరాలకు: 99896 55554
ప్రతి గురువారం సా।। 6:30 గం।।లకు ఆరాధన T.V లో చూడండి



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*